



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

27 to 2 ఏప్రిల్ 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 8 | పేజీలు :6




విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. విశ్వ విద్యాలయం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని గవర్నర్ దృష్టికి తీసుకు వచ్చారు. వీసీ ప్రసాదరెడ్డితో పాటు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ కూడా ఉన్నారు.

-ఏయూ న్యూస్

# ఆరోగ్యం మన చేతుల్లోనే..!



- ఏయూలో పౌష్టికాహార ప్రదర్శన
- అందుబాటులో ఉన్న దినుసులతో పౌష్టికాహారం తయారీ
- అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి






ఆహార ప్రదర్శనను తిలకిస్తున్న రెక్టార్ సమత, ఇ.సి. మెంబర్ శోభశ్రీ



ఫుడ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

శరీరానికి బలాన్నిచ్చేది, రోగ నిరోధక శక్తిని పెంపొందించేది ఆహారమే. సరైన రీతిలో తీసుకుంటే శ్రేష్ట ఆహారమే ఔషధంగా పనిచేస్తుంది. ప్రజలకు శ్రేష్టమైన ఆహారంపై అవగాహన కల్పిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫుడ్, న్యూట్రిషన్, డైటిక్స్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ విభాగంలో శ్రేష్ట ఆహారం పేరుతో పోషకాహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు.

వార్త 4 వ పేజీలో

## సిఎఫ్‌టిఆర్‌ఐతో ఏయూ భాగస్వామ్యం కావాలి

**కేంద్రం సంచాలకుల శ్రీదేవి అన్న పూర్ణ సింగ్ ఆహ్వానం**

**అవగాహన ఒప్పందం చేసుకునే దిశగా చర్చలు**



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ -మైసూర్)ను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం సంచాలకులు శ్రీదేవి అన్నపూర్ణసింగ్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ టెక్నాలజీ-రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో సిఎఫ్ టి ఆర్ ఐ భాగ స్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఈ దిశగా అవగాహన ఒప్పందం చేసుకోవ డానికి మిగతా 2 వ పేజీలో

## ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలి

**నారీశక్తి పురస్కార అవార్డు గ్రహీత ఆచార్య ప్రసన్న శ్రీ**




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన ప్రోత్సాహం తోనే తాను రాష్ట్రపతి నుంచి నారీశక్తి పురస్కారం అందుకున్నానని ఏయూ ఆంగ్ల విభాగం ఆచార్యులు నారీ పురస్కార గ్రహీత ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. శనివారం అమెరికన్ కార్నర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రిపేరింగ్ స్టూడెంట్ ఫర్ ఇంగ్లీషు లాంగ్వేజ్ టస్ట్ వర్క్‌షాప్ ముగింపు మిగతా 2 వ పేజీలో

## ఉచిత న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని మార్చి 29న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.హరిహర నాథ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ కళాశాలలో ఇటువంటి కేంద్రాలను ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు అవగాహన ఏర్పడు తుందన్నారు. విద్యార్థులను దీనిలో భాగస్వాములను చేయడం ద్వారా భవిష్యత్తులో వారుకూడా ఉచిత న్యాయ సహాయాన్ని అందించడా నికి ముందుకు వస్తారన్నారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి కె.కె.వి.బి కృష్ణ న్యాయ కళాశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన ఉన్నతవిద్య సంయుక్త కార్యదర్శి



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఉన్నత విద్యా శాఖ సంయుక్త కార్యదర్శి వై.వెంకట పతిరావు శనివారం సందర్శించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో మర్యాదపూర్వ కంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని రిజిస్ట్రార్ వివరించారు. అనంతరం ఏయూ ఫార్మశీ కళాశాలలో నిర్వహి స్తున్న జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులకు దిశ చట్టంపై అవగాహన కల్పిస్తున్న విధానం మిగతా 2 వ పేజీలో

## ఆంగ్ల భాష పరిజ్ఞానం అభివృద్ధి చోదకం

**ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత**



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంగ్ల భాష పరి జ్ఞానం వ్యక్తి అభివృద్ధికి చోదక శక్తిగా నిలుస్తుం దని ఏయూ రెక్టార్ ఆచా ర్య కె.సమత అన్నారు. ఏయూ ఆంగ్ల విభాగం ఆధ్వర్యం మిగతా 2 వ పేజీలో

## ఆంగ్ల భాష పరిజ్ఞానం అభివృద్ధి చోదకం

▶▶ మొదటి పేజీ తరువాయి

లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 'ఆంగ్ల భాష, సాహిత్యాలపై విపత్తు, వైపరీత్యాల ప్రభావం' ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు, సాంకేతిక నిపుణులకు ఆంగ్ల భాష ఎంతో అవసరమన్నారు. పొరుగు దేశాలపై దాడులు, హింసకు పాల్పడటం సరికాదన్నారు. సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, బీహార్‌లోని దర్భంగా వర్సిటీ మాజీ ఆచార్యులు ఉత్తమ్ లాల్ ఠాకూర్, లెండి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.హరి బాబు, ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య సాల్మన్ బెన్నీ ప్రసంగించారు.

## ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలి

▶▶ మొదటి పేజీ తరువాయి



సందర్భంగా ఆచార్య ప్రశన్నశ్రీ, ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీ రింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు పాల్గొని అధ్యాపకులు, పరిశోధకులకు సర్టిఫికేట్ ప్రదానం చేసారు. అనంతరం ప్రశంగించారు. అధ్యక్షత వహించిన అమెరికన్ కార్నర్ మెంటార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ విదేశాలలో తను చదువులను కొనసాగించాలనుకునే విద్యార్థులకు ఆంగ్లభాషా సామర్థ్యం ఉండాలన్నారు. ఈ కార్నర్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు, యువ నిపుణులతో సన్నిహితంగా ఉండటమే కాక ఇంగ్లీషు భాషా ప్రాధాన్యతపై శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ శిక్షకులు కీర్తి అజాద్. డాక్టర్ సుమా కోదండరామ్, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఎన్. సోలమన్ బెన్నీ, కో కన్వీనర్ డాక్టర్ ఎస్. దాస్, కో ఆర్డినేటర్స్ డాక్టర్ బి.లక్ష్మయ్య, డాక్టర్ ఎన్. రవి వినిసెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎఫ్‌టీఆర్‌ఐతో ఏయూ భాగస్వామ్యం కావాలి

▶▶ మొదటి పేజీ తరువాయి



సాధ్యాసాధ్యాలపై రెండు సంస్థల ప్రతినిధులు ప్రాథమిక చర్చలు జరిపారు. అనంతరం ఏయూ అధికారులు సిఎఫ్‌టిఆర్ఐ ప్రాంగణంలో వివిధ విభాగాలను సందర్శించారు. కార్యక్రమంలో సిఎఫ్‌టిఆర్ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన ఉన్నత విద్య కార్యదర్శి

▶▶ మొదటి పేజీ తరువాయి

ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతిని వెంకటపతి రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్ పాల్గొన్నారు.






**కె.వి ఆనందరావు, ఎల్ఎల్ఎం పీహెచ్‌డీ**

ఆంధ్రవిశ్వ విద్యాలయం ఎంతో మంది మేధావులను సమాజానికి అందజేసింది. వారు వివిధ రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందారు. **"పూర్వ విద్యార్థులతో ఒక మాట"** శీర్షికను ఏయూ లుక్స్ పాఠకులకు అందజేస్తుంది. ఈ వారం ఏయూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజి ఆఫ్ లా లో ఎల్ఎల్ఎం చేసి, న్యాయ విభాగంలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పొందిన డాక్టర్ కె.వి.ఆనందరావుతో ఒక మట.

**ఏయూ న్యూస్, మార్చి :** విశాఖ మహానగరానికి చెందిన డాక్టర్ కె.వి. ఆనందరావు(74) ఆంధ్ర విశ్వవిద్యాలయంతో 1996 నుండి అనుబంధం ఉంది. బీకాం పూర్తి చేసిన ఈయన 1996లో ఏయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2019లో ఇదే న్యాయ కళాశాల లో న్యాయ శాస్త్రానికి సంబంధించి పీహెచ్‌డీ చేశారు. 40 ఏళ్ల పాటు స్టేట్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. చదవడం ఒక హాబీ, ఇప్పటికి పలు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు చేశాను. సైకాలజీ, రూరల్ డవలప్‌మెంట్, సోషియా లజీ తదితర కోర్సుల్లో పట్టాలు పొందాను. ఆచార్యుల మంచితనాన్ని చులకన భావంతో చూడ కూడదు. క్రమశిక్షణ కలిగి ఉంటే ఏ విద్యార్థి ఐనా ఉన్నత స్థానాలకు అధిరోహించగలరు. ఆచార్యులతో సత్సంబంధాలు ఉన్నట్లైతే వారు మనకు మార్గదర్శకులవుతారు. వారి అడుగు జాడల్లో మనం నడిచి సూచనలు పాటిస్తే అభివృద్ధికి తోడ్పడతారు. నా పీహెచ్ డీ గైడ్ ఆచార్య డీ.ఎస్ ప్రకాశ్‌రావు పర్యవేక్షణలో పరి శోధనను విజయవంతంగా పూర్తి చేశాను. నేటికీ ఆచార్యులంటే భయం, భక్తి, గౌరవం ఉంది. ఏయూలో చదివామంటే మనకే గర్వకారణంగాను, పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగానూ

## ఎన్ఎస్ఎస్ సేవలు శ్లాఘనీయం

### రెక్టర్ ఆచార్య కె. సమత



**ఏయూ న్యూస్, మార్చి :** జాతీయ సేవ పథకం సేవలు అత్యంత శ్లాఘనీయమని రెక్టార్ ఆచార్య కె. సమత అన్నారు. ఏయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాల్‌లో మార్చి 30న ఏయూ ఎన్ఎస్ఎస్ సలహా కమిటీ సమావేశానికి రెక్టార్ అధ్యక్షత వహించారు. అనంతరం మాట్లాడుతూ ఉన్నత విద్యలో జాతీయ సేవా పథకం పాత్ర కీలకమైందన్నారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ టి. అశోక్ రెడ్డి, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్, జాతీయ సేవ పథకం ట్రైనింగ్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి.రామచంద్రరావు, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య శోభ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సమయాన్ని జ్ఞాన సముపార్జనకు వెచ్చించండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథ శర్మ



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని జ్ఞాన సముపార్జనకు వెచ్చించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.హరిహర నాథ శర్మ అన్నారు. మార్చి 29 ఉదయం ఏయూ న్యాయ కళాశాల ప్లేస్‌మెంట్ కన్సల్టెన్సీ సెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'న్యాయ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు' ఒక రోజు వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. వృత్తిని అనుసరించడం నేర్చుకోవాలన్నారు. సమాజానికి సేవ చేసే అవకాశం న్యాయవాదులకు ఉంటుందని, సామాజిక ఇంజనీర్లుగా న్యాయవాదులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల స్థాయిలో అపరిమిత జ్ఞానాన్ని పొందడానికి కృషిచేయాలని సూచించారు. న్యాయనిపుణులకు భారీ వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు నేడు పుష్కలంగా లభిస్తున్నాయన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఉన్నతికి అంతర్గత ప్రేరణ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకుని స్వీయ ప్రేరణతో ముందుకు సాగాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ న్యాయవాదులుగా, కార్పొరేట్ రంగాలలో సైతం వీరికి డిమాండ్ పెరిగిందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన సామర్థ్యాలను విద్యార్థులు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఉపాధి అవకాశాలపై ఏయూ న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య వై.సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ అధికారిణి ఆచార్య కె.సీతా మాణిక్యం, ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య డి.సూర్యప్రకాష రావు, డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్, డాక్టర్ కె.పల్లవి, రెహామున్నీసాబేగం, ప్రీతి మోక్షగుండం, న్యాయవాది వై.ఎస్ లక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

### ఉషూ పోటీల్లో బాలకు బ్రాంజ్ మెడల్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉషూ జట్టులో చల్లా బాల బ్రాంజ్ మెడల్ సాధించింది. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల ఉషూ చాంపియన్ షిప్ మార్చి 28 నుండి 31 వరకూ పంజాబ్ యూనివర్సిటీలో జరిగాయి. ఈ పోటీల్లో 56 కేజీల లోపు విభాగంలో ఏయూ, వారణాసి యూనివర్సిటీల మధ్య జరిగిన పోటీల్లో ఏయూ నుండి పాల్గొన్న బాలకు బ్రాంజ్ మెడల్ లభించింది.





## నగరాభివృద్ధిలో నిపుణుల భాగస్వామ్యం అవసరం

### జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ శ

**ఏయూ న్యూస్, మార్చి :** నగరాభి వృద్ధిలో నిపుణుల సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమని జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీశ అన్నారు. మార్చి 29న ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి ప్రసాదరెడ్డితో జీవీఎంసీ కమీషనర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ సివిల్ ఇంజనీరింగ్, పర్యావణ శాస్త్రం, మేనేజ్‌మెంట్, జర్నలిజం ఆచార్యులతో చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఆచార్య వై.అబ్బులు, ఆచార్య వజీర్ మహ్మద్, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితంగా యువతను తీర్చి దిద్దాలి




**ఏయూ న్యూస్, మార్చి :** సమాజ హితాన్ని కాంక్షించే వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మగాంధీ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్‌తో సంయుక్తంగా నిర్వహిస్తున్న వారం రోజుల ఆచార్యుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంతో యువతనం అనుసంధానం చేయడం వలన అనేక సత్ఫలితాలు వస్తాయన్నారు. వారంరోజుల శిక్షణలో భాగంగా నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వలన జీవనోపాధులపై ప్రభావం చూపుతుంది : రెక్టార్ ఆచార్య సమత




**ఏయూ న్యూస్, మార్చి :** కోవిడ్ వలన జీవనోపాధిపై ప్రభావం చూపుతుంది. రెక్టార్ ఆచార్య శ్రీ కె. సమత వెనుకబడిన సమూహాల ఆహారం, కోవిడ్ 19 వ్యాప్తి కారణంగాను. మూడో ప్రపంచ దేశాలలో మాదిరిగానే భారతదేశంలోనూ సామాజికంగా ఆర్థికంగా భద్రత, జీవనోపాధిపై ప్రభావం చూపిందని ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ స్టడీ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగిన సదస్సు ముగిసిన సందర్భంగా రెక్టార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశంసించారు. భారతదేశంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సమూహాల ఆహార భద్రత మరియు అభివృద్ధిపై జాతీయ సదస్సు నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. మరో ముఖ్యవక్తగా ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ. వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనాలను శాస్త్రీయ పద్ధతిలో పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని జీవనోపాధికి తగిన ఎంపికగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం నగరాలకు ప్రజల వలసలు తగ్గుతాయన్నారు. గ్రామీ ఉపాధి కార్యక్రమాలను పటిష్టం చేయడంతోపాటు ప్రజా అభి వృద్ధి పనుల కోసం సంవత్సరానికి పనిదినాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెనర్జీ చక్కా, అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎన్. కిషోర్‌బాబు, డాక్టర్ ఎన్. బాబావలి, సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి. సుబ్బారావు పాల్గొన్నారు.

## విద్యార్థులు కు కోవిడ్ పై అవగాహన కల్పించాలి



**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులకు కోవిడ్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ పి. జ్యోష్న అన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మాకళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. చంద్రంపాలెం. మధురవాడ పోస్తల్వాలి క్లినిక్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి సూచనలు మేరకు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష శాస్త్రంలో ఎం. భారతికి పీహెచ్‌డీ అవార్డు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీలో పరిశోధన చేసిన మొల్లేటి భారతికి డాక్టరేట్ వచ్చింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రొసీడింగ్ సర్టిఫికేట్ ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ఏయూలో ఆదివాసీ అధ్యయన కేంద్రం

**ఏయూతో కార్డ్ ఎంఓయు**




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆదివాసీ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేస్తామని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సెంటర్ ఫర్ ఆదివాసీ రీసెర్చ్ డెవలప్‌మెంట్(కార్డ్) అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కార్డ్ సంచాలకులు బిక్రమ్ కేశరిజన పరస్పరం సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ కార్డ్ సహాయంతో సంయుక్తంగా ప్రాజెక్టులు, ఆదివాసీ అభ్యున్నతికి ఉపయుక్తమైన నైపుణ్య కార్యక్రమాలను చేపడతామన్నారు. ఆదివాసీ యువతకు నైపుణ్యాలను అందించే విధంగా శిక్షణ కార్యక్రమాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, రీసెర్చ్-డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నిషేధం పై అవగాహన సదస్సు



**ఏయూ న్యూస్, మార్చి :** గ్రీన్ వాలీ ఫౌండేషన్ మరియు ఎన్. ఎస్.ఎస్ యూనిట్ ప్రత్యేక సేవాశిబిరం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్థాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వ హించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఉమరాజ్ (గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ చైర్మన్ మరియు స్టేట్ కోఆర్డినేటర్) ప్రస్తుతం యువత మాదకద్రవ్యాల మత్తులో పడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాయి. ఇటువంటివారి కోసం అన్ని విధా లుగా వారిని మత్తు నుంచి కాపాడడానికి మా సంస్థ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలియ జేశారు.

అనంతరం ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హరనాథ్ గారు మాట్లాడుతూ ఎంతో విలువైన జీవితాలను మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత తమ విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని, తమ కుటుంబాలకు గర్భశోకాన్ని మిగులుస్తున్నాం౦ న్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.విజయ రవీంద్ర గారు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావుగారు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ శ్రీ జి.వెంకటేశ్వర రావు, డాక్టర్ బి రాజేష్ కుమార్. స్కూల్ హెచ్.ఎం.బి.కె దుర్గ కుమారి గారు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# సమతుల ఆహారంతో మెరుగైన ఆరోగ్యం




## ఏయూ వీసీ
## ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** సమతుల ఆహారంతో మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఫుడ్,న్యూట్రిషన్ డైటిక్స్ విభాగం ఆధ్వర్యంలో విభాగ విద్యార్థులచే తయారు చేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శనను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భం గా ప్రదర్శనను తిలకించి, విద్యార్థులో మాట్లాడారు. పోషకాహార ప్రాధాన్యత పెరిగిందని, దీనిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు చిన్న వయసువారు సైతం దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని నివారించా ల్సిన అవసరం ఉందన్నారు. సరైన పరిమాణంలో సమతుల ఆహారం స్వీకరిండం వలన ఆరోగ్య సమస్య లను రూపుమాపడం సాధ్యపడుతుందన్నారు. ఆహారం, శారీరక వ్యాయామం వ్యక్తి ఆరో గ్యాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. రానున్న విద్యా సంవ త్సరం నుంచి బిటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారం భిస్తామన్నారు. దీనికి సిఎఫ్‌టిఆర్ఐ సహకారం తీసు కుంటామన్నారు. విద్యార్థులు స్టార్ట ప్‌లు ప్రారంభించే దిశగా పనిచేయాలని సూచిం చారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీని వాస రావు మాట్లాడుతూ ఏయూ విద్యార్థులు కన్స ల్టెంట్‌లుగా మారాలని సూచించారు. కౌన్సెలింగ్ సేవలు అందించడం అవసరమన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య లక్ష్మి తదితరులు ప్రసంగించారు. ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఆచార్య జి.సుధాకర్, ఆచార్య పద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భ గంగా విభాగ అధ్యాపకు రాలు డాక్టర్ ఎం.రాజేశ్వరి, షేక్ నజీదా, ఎం.వాణి కాత్యాయని, అంబటి పూజలు రచించిన పోషకాహార వంటలు తయారీ పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు.




### వీసీ సూచనలతోనే ప్రదర్శన ఏర్పాటు



శ్రేష్ట ఆహారం పేరుతో విద్యార్థులతో ప్రదర్శన ఏర్పాటు చేసే విధంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచనలు చేశారు. 64 మంది ఎంఎస్‌సీ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ అండ్ డైట్స్ విద్యార్థులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశాము. ప్రస్తుత పరిస్థితిల్లో సమతుల ఆహారం లేక అనారోగ్యానికి గురవుతున్నారు. అటువంటి వారు తీసుకోవలసిని ఆహారాన్ని ప్రదర్శనలో ఉంచాం.

– విభాగం హెడ్ ఆచార్య వి.లక్ష్మి

### రోగాల నివారణకు ఆవరణ మొక్కల కషాయం మేలు



వివిధ మొక్కల నుండి ఆకులు, పువ్వులు, పండ్ల ద్వారా కషాయాలను తయారు చేసి, వాటిని ఉపయోగించి, మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ వంటి రోగాల నివారణకు ఉపయోగ పడే విధంగా ఎంఎస్‌సీ విద్యార్థులు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉదాహరణకు ఇంట్లో ఉన్న జామ చెట్టు ఆకులు మరగకాస్తే వచ్చిన కాషాయంతో డయాబెటిక్ నిరోధించవచ్చు.

–అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాజేశ్వరి

### ఆచార్యుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది



విద్యార్థులు అందరూ టీమ్ వర్క్ చేసే విధంగా విభాగం ఆచార్యులు సూచనలు సలహాలు అందించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు విభాగం అందించిన మెటీరియల్ తో సమతుల్య ఆహారం తయారీ, తక్కువ ఖర్చుతో వివిధ రోగాలు నయం చేసే కషాయం తయారీ, చిన్నపిల్లలు ఇష్టపడే విధంగా నవధాన్యాలతో తినుబండారు తయారీ శిక్షణ అందించారు.

–ఎ. పూజ, సీనియర్ రీసెర్చ్ ఫెలో

### ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగం



ఈ పౌష్టికాహార ప్రదర్శన ద్వారా ప్రాజెక్టు తయారు చేయడం సత్ఫలితాలిస్తుంది. ఆచార్యులు అందించిన ప్రోత్సాహంతో పండ్లు ఆకులతో వివిధ పోషకాలు ఉన్న తినుబండారాలు తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రదర్శన వలన విద్యార్థులకు ఫైనల్ ఇయర్‌లో ప్రాజెక్టు తయారు చేసే విధంగా ఉపయోగ పడింది.

–శ్రీకావ్య, ఎంఎస్సీ విద్యార్థి

---

# ఆర్.ఐ.బి.పి.ఎ.ల్.ఒ.ఐ వైస్ ప్రెసిడెంట్ రామ్‌ప్రసాద్‌కు అభినందనలు



ఆర్.ఐ.బి.పి.ఎ.ల్.ఒ.ఐ వైస్ ప్రెసిడెంట్ రామ్ ప్రసాద్‌ను సత్కరిస్తున్న డిఫెన్స్ అధికారులు

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వ విద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ విద్యార్థులకు ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ పై రీ ఇన్సూ రెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫ్ ఇండియా (ఆర్ఐబిపిఎల్ఒఐ) వైస్ ప్రెసి డెంట్ రామ్ ప్రసాద్ ప్రసంగిం చారు.

అనంతరం రామ్‌ప్రసాద్ సెంట ర్ డిఫెన్స్ స్టడీస్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భం గా డిఫెన్స్ విద్యా ర్థులు రామ్ ప్రసాద్‌ను సత్కరిం చారు. డాక్టర్ ఉజ్వల కుమార్ ఘటక్ మాట్లాడుతూ రామ్ ప్రసాద్‌కు పలు కోర్సుల వివరాలు వెల్లడిం చారు. వర్సిటీ డిఫెన్స్ ఉద్యోగు ల కోసం పలు కోర్సులు ఎం.ఎ, హ్యూమన్ రిసోర్స్ మేనేజిమెట్ కోర్సు, డిఫెన్స్ టెక్నాలజీ ఎంట ెక్ కోర్సు, రక్షణ రంగాల్లో పనిచేసే సిబ్బందికి అంది స్తున్నారని పేర్కొన్నారు. ఈ చర్చా కార్య క్రమంలో పి.ఆర్.సి ఫైర్ అండ్ ఇండస్ట్రీ సేఫ్టీ ఇంజినీరింగ్‌కు చెందిన 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఇంటరాక్ట్ ఐన రాంప్రసాద్

# భాషా శాస్త్రాలపై విద్యార్థులు పట్టు సాధించాలి




## ఏయూ వీసీ
## ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులు భాషా శాస్త్రాలపై పట్టు సాధించడం ద్వారా మెరుగైన అవకాశాలను పొందడం వీలవుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు' ఆంగ్ల భాష, సాహిత్యాలపై విపత్తు, వైపరీత్యాల ప్రభావం'ను ఆయన ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ ఆంగ్ల భాష గ్లోబల్ లాంగ్వేజ్‌గా నిలుస్తుందన్నారు. ఎన్నో సవాళ్లను తట్టుకుని ఇది నిలబడిందన్నారు. తక్కువ పదాలలో భావాన్ని వ్యక్తం చేయడం ఎంతో అవసరమన్నారు. దీనికి అనుగుణంగా మనల్ని మనం మార్పు చేసుకో వాలని సూచించారు. నేటి తరం ఆలోచనలకు, ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా ఆచార్యుల బోధన జరపడం ఎంతో అవసరమన్నారు. సామాజిక మాధ్యమాలను ఆధారంగా చేసుకుని విభిన్న అంశాల పై చర్చలు, రచనలు జరపాలని సూచించారు. వీటి ద్వారా యువతకు చేరువ కావడం సులభమవు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ భాష, సాహిత్యంలో ప్రమాణాలను నిలపడం ఎంతో అవసరమన్నారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సాధిం చడం వలన విశ్వవ్యాప్తంగా భారతీయులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. భాషను సాంకేతి కత ప్రభావితం చేస్తోందని, ఈ తరుణంలో వ్యాకం ణానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసర మన్నారు.సదస్సు కన్వీనర్, ఆర్ట్స్,కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడు తూ సదస్సులో 50 పరిశోధన పత్రాలు వచ్చాయని, బెంగాల్, ఒరిస్సా, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. నేపాల్ త్రిభువన్ వర్సిటీ ఆచార్యులు కుమ ప్రసాద్ శర్మ, భారత విద్య మంత్రిత్వ శాఖ ఇడిసిఐఎల్ జనరల్ మేనేజర్ డాక్టర్ షేక్ సులేమాన్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సాలమన్ బెన్నీ, విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. గతంలో నిర్వహించిన సదస్సు పరిశోధన పత్రాల సంచికను వీసీ ఆవిష్కరించారు.



# ఏయూ న్యాయ కళాశాలది ప్రత్యేక స్థానం



## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలది ప్రత్యేక స్థానమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. మార్చి 31న ఏయూ అంబేద్కర్ న్యాయ కళాశాల ఆచార్యులు దాసరి సూర్యప్రకాశరావు ఉద్యోగ విరమణ సత్కార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య సూర్యప్రకాశ రావు దంపతులను సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. న్యాయ కళాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకు రావడంలో కళాశాల ఆచార్యులే కారణమన్నారు. తమ జ్ఞానంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో న్యాయ నిపుణులను అందించిన ఘనత ఈ కళాశాలకు చెందింద న్నారు. డిఎస్ ఎన్ఎల్ యూ పూర్వ చాన్సలర్ ఆచార్య ఏ. లక్ష్మీనాథ్ మాట్లాడుతూ చట్టం అన్నింటికంటే ఉన్నతమైనదన్నారు. బెంగళూరు ఎన్ఎల్ఐఎస్ యూ పూర్వ ఆచార్యులు ఆర్.వెం కటరావు మాట్లాడుతూ వ్యక్తి అభ్యున్నతికి రాజ్యాంగం మార్గం చూపిందన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ న్యాయం పొందడంలో జాప్యం కూడా అన్యాయ మేనన్నారు.

సహజ న్యాయం అందించడం ఎంతో ప్రధానమన్నారు. పారదర్శకమైన, మెరుగైన పాలన ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. కార్యక్రమంలో ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.సీతా మాణిక్యం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య ఏ.రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య సూర్యప్రకాశరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ప్రారంభించారు.

# కెప్టెన్ రామకృష్ణకు మ్యాన్ ఆఫ్ ది ఎక్సలెన్స్ అవార్డు

## అభినందించిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీస్ డైరెక్టర్ ఆచార్య వి.ఎస్.కె.ప్రసాద్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వకళా పరిషత్ గణిత విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న కెప్టెన్ డాక్టర్ ఎన్. రామకృష్ణ ప్రతిష్టాత్మక 'ఫా' మేన్ ఆఫ్ ఎక్సెన్స్ 2022 ను అవార్డును పొందారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ ఉగాదిని పురస్కరించుకుని ప్రధానం చేసిన ఉగాది విశిష్ట పురస్కారంను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ డైరెక్టర్ ఆచార్య వి ఎస్ ఆర్ కె ప్రసాద్ శుక్రవారం సాయంత్రం తమ కాన్ఫరెన్స్ హాల్లో అందించి ప్రశంసించారు. డాక్టర్ ఎన్. రామకృష్ణ విశేష సేవలు అందించడంతో పాటు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు గణిత విభాగంలో పేరొందిన ఆచార్యునిగా తన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి కూడా పాల్గొని డాక్టర్ ఎన్. రామకృష్ణ అభినందించారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న కెప్టెన్ డాక్టర్ ఎన్. రామకృష్ణ కు తమ సంస్థ ద్వారా అవార్డు బహూకరించడం ఆనందదాయకమని సన్ మూర్తి పేర్కొన్నారు.

# మహిళా బద్రత మనందరి బాధ్యత : రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్





**ఏయూ న్యూస్, మార్చి :** సమాజంలో మహిళలకు బద్రత కల్పించడం మనందరి బాధ్యతని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ అన్నారు. శుక్రవారం ఉద'యం ఏయూ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల బద్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతోం దన్నారు.

దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన దిశ యాప్ వారికి భరోసాను ఇస్తోందన్నారు. ఏపి మహిళా కమిషన్, ఏయూ దుర్గాబాయి దేశ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించాయి. పోటీలో 112 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ రాజ మాణిక్యం, ఉష రాణి,డాక్టర్ సాయిబాల, డాక్టర్ సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఐ.ఎ.ఎస్.ఇ మూడో సెమిస్టర్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఐ.ఎ.ఎస్.ఇ విభాగంలో బి.ఇడి మూడో సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు ఏప్రిల్ 1న జరిగిన పరీక్షలను రెక్టార్ కె. సమత, ఐ.ఎ.ఎస్.ఇ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శోభశ్రీ పర్యవేక్షించారు. పరీక్షలు సజావుగా జరగడంపై హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి




**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మసూటికల్ సైన్సెస్(ఏయుసిఓపిఎస్) ఆధ్వర్యంలో 7 రోజుల పాటు మధురవాడ రజక వీధి, కళాశాల ప్రాంగణంలో, ఏయూ ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం, స్కూళ్లలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. శైలజ తెలిపారు. ఈ వారం రోజుల్లో స్వచ్ఛ భారత్, మొక్కలు నాటడం, మహిళ లకు ఆత్మరక్షణపై అవగాహన, కోవిడ్ పై అవగాహన, వైద్య శిబిరం ఫెమినైన్ హైజీన్ కార్యక్ర మాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఈ ఎన్ఎస్ఎస్ శిబిరం లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ హరినాథ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. శైలజ, యాజమాన్య విద్యార్థులను అభినందించారు.

# ట్రాఫిక్ డీఎస్పీకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ట్రాఫిక్ డిఎస్పి ఆర్.శ్రీనివాస్ ట్రాఫిక్ కనెక్టెడ్ సబ్జెక్ట్‌పై డాక్టరేట్ పొందారు. ఈ మేరకు ఏప్రిల్ 1న ఏయూ వీసీ ఆచార్య ప్రొఫెసర్ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ట్రాఫిక్ డీఎస్పి శ్రీనివాస్, ఎంబీఏ, ఎంఎ ఆంత్రోపాలజీ, ఎంఎ లిటరేచర్, బిఎల్, కూడా చదివాడు. ఇతను ఏపీ సేవా పతకం కూడా అదుకున్నారు. భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుండి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీసు మెడల్ పొందారు. టాఫిక్ రిలేటెడ్ సబ్జెక్ట్‌పై పీహెచ్‌డీ చేయడంలో ప్రొఫెసర్ జాలాది రవి మార్గనిర్దేశం చేశారు.

# ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలి




వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, మార్చి :** ఆచార్య పి.వి.జె.డి.ప్రసాదరెడ్డి మార్చి 29 ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహించడంతో పాటు క్రీడల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. మార్చి 29 ఏయూ జిమ్నాజియం హాల్లో సాఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ లీగ్ టోర్నమెంట్ పురుషులు, మహిళలు విభాగంలో జరిగాయి. ఈ పోటీలకు వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ సాదించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించింద న్నారు. డిఎస్సీ లో క్రీడా కోటా పంచా యితీ కార్య ద ర్శు లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తది తర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉపాధి కల్పించినట్లు తెలి పారు. మంచి ప్రతిభ సాదిస్తే మరిన్ని ఉద్యోగాలు



యువత చేరువ అవుతాయ న్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య క్రీడా శిక్షకులు ఎన్. సూర్యారావు మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి 113 వ ం ది పురుషులు, 64 మంది మహిళలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొ న్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయ మోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి. సెట్విస్ ముఖ్య కార్య నిర్వహణాధికారి పి. నాగేశ్వరరావు, ఎపి బాక్సింగ్ అసోసి యేషన్ కార్యదర్శి లక్ష్మణదేవ్. అర్జున అవార్డి బాక్సింగ్ ఎస్. జయరాం. సాఫ్ బోర్డు మెంబర్ శ్రీనివాస్. డి రామకృష్ణారెడ్డి. డి. నాగేశ్వరరావు, స్పోర్ట్స్ ఆఫీసర్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ చదరంగం పురుషుల మహిలల జట్టు ఎంపిక



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషులు, మహిళల చదరంగం జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమిళనాడు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏప్రిల్ 1 నుండి 3 వరకూ పోటీలు జరుగుతాయ న్నారు. మహిళల జట్టులో జె.కరుణ, బి. యమున(గవర్నమెంట్ డిగ్రీ కాలేజి , చీపురపల్లి), విశాఖ జి.డి.సి, కాలేజి నుండి చిన్ని శ్రీదేవి, డాక్టర్ ఎల్.బి కాలేజి నుండి ఎం.ప్రేమలత, ఎం. అమూల్య( విశాఖ సెంట్ ఆన్స కాలేజి), పురుషుల విభాగంలో సీహెచ్ ఈశ్వరసాయి అఖిల్(యాక్ట్ డిగ్రీ కాలేజి) ఆర్ . తరుణ్ సాయి ప్రసాద్(ఏయూ ఇంజినీరింగ్ కాలేజి) బి. లక్ష్మి కాంత్(జి.డి.సి, చీపురుపల్లి), ఎస్.చంద్ర శేఖర్ (సమతా కాలేజి), డి.యశ్వంత్ ( గాయత్రి కాలేజి, విజయనగరం), ఎన్ సాయిశివలోకేష్ (అనిట్స్) ఎంపికైనట్లు తెలిపారు. పురుషుల జట్టు కోచ్గా జి. సాయిరామ్, మహిళల జట్టు కోచ్గా ఎం.రవితేజ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ విజయ పల్లవి, సమతా కళాశాల పి.డి ఐ వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది శ్రీను, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి




## విశాఖ నగర మేయర్ గొలగాన హరి వెంకటకుమారి

ప్రతి విద్యార్థికి సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని విశాఖ నగర మేయర్ గొల గాన హరి వెంకటకుమారి అన్నారు. సమతకళాశాల, ఏయూ ఆధ్వర్యం లో వారం రోజులు పాటు నిర్వహిం చిన ఎన్ఎస్ఎస్ శిభిరం ముగిసిం ది. ఈసంద ర్భంగా మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంత రం మాట్లాడుతూ ఇర పై వార్డు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎ స్ఎస్ వాలంటీర్లు చక్కగా పనిచేశారని స్కూల్ విద్యార్థులకు పోషకాహార విలువలు గురించి. మెడికల్ క్యాంప్ నిర్వహించి. పిల్లలందరికీ ఉచితంగా మందులు సరఫరా చేయడం చాలా గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వ హించడం. వ్యాక్సినేషన్ గురించి, ప్రభుత్వపథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల ప్రశంసించారు . కళాశాల ప్రిన్సి పాల్ డైరెకట్ డాక్టర్ విజయర వీంద్ర మాట్లాడుతూ సమత కళాశాల సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఇరవైవార్డు కార్పోరేటర్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ప్రజలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయో గపడ్డాయని తెలిపారు. ఆటల పోటీలలో గెలుపు సాధించి న విద్యార్థులకు బహుమతి ప్రధా నం చేయడం వలన ఏ ద్యార్థుల్లో ఆటలపై ఆశక్తి పెరుగుతుందన్నారు . కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి . శ్రీనివాసరావు , హెచ్ఎంబి.కె దుర్గాకుమారి , ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జి . వెంకటేశ్వరరావు , డాక్టర్ బి . రాజేష్ కుమార్ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఎల్బీ కళాశాలలో పవర్ లిఫ్టింగ్ పోటీలు




**ఏయూ న్యూస్, మార్చి :** డాక్టర్ ఎల్బీ కళాశాలలో పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలు మార్చి 30న జరిగాయి. ఈపోటీలను ఏయూ వ్యాయామ విద్యావి భాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ పాల్గొని ప్రారంభించారు. వివిధ కేటగిరిల్లో డాక్టర్ ఎల్బీ. కళాశాల క్రీడాకారులు కె యశ్వంత్. ప్రసాద్. బి.అనిల్ కుమార్. కె.సాయి చరన్, ఎం. దుర్గాప్రసాద్, ఎం.మధు. బి. అబి . షేక్ ప్రధమ స్థానంలో నిలిచారు. ఆదిత్యాకళాశాలకు చెందిన క్రీడా కారుడు ఎన్. మోహన్ రాకేష్ ప్రధ మ స్థానంలో నిల్చారు. విజేతలకు ఆచార్య లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ కళా శాల వ్యాయామ విద్యావి భాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్. శ్రీకాంత్. డాక్టర్ లక్ష్మరెడ్డి. యు. గంగాభవాణీ తదితరులు పాల్గొన్నారు .

# క్రీడల్లో పాల్గొనడం వలన సంపూర్ణ ఆరోగ్యం : ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీ





**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మంచి వ్యాయామం తోపాటు ఆరోగ్యం చేకూరు తుందని ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య టి. శోభాశ్రీ పేర్కొన్నారు. మార్చి 30న ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానం లో ఐ.ఎ. ఎస్.ఇ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వరకూ. నిర్వహిస్తు న్న అంతర విభాగాల క్రికెట్ పోటీలును ఆచార్య శోభాశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కంప్యూ టర్ సైన్స్, ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ జట్లు ను అభి నందించారు. ఈ కార్య క్రమంలో ఏయూ వ్యాయా మ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి. ఐఎ ఎస్ఇ ఉపాధ్యాయులూక్టర్ జి. విద్యావతి, డాక్టర్ వై. శ్రీదేవి. డాక్టర్ కె.తిరుమలాంబ, డాక్టర్ ఎం. పుష్పరాజ్యం, పిడి లక్ష్మయ్య, వై అప్పలరాజు, బి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422